

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్ధిపేట

గురువారం 10 జూలై 2025



## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర విద్య, శ్రేయస్సు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

కేజీబీవీ బాలికల పాఠశాలను( మైనారిటీ) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య





మిగతా 4లో

## ఉచిత కుట్టు శిక్షణా శిబిరంను ప్రారంభించిన

### జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి భాస్కర్

- ప్రభుత్వ పాఠశాలలు బలోతం కావాలి
- ఆర్థికంగా ఎదగాలి
- ఎర్త్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి - పిల్లలకు కళ్ళజోడు పంపిణీ








మిగతా 4లో

## నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

భారతి నగర్ డివిజన్ పరిధిలో కోటి 26 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన






మిగతా 5లో

## అసైన్మెంట్ భూముల అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధం?

✦ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ లక్ష్యం





మిగతా 5లో

## యావపూర్ లో ట్రాక్టర్ బోల్తా



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం ట్రాక్టర్ బోల్తా పడగా డ్రైవర్, లేబర్ ప్రమాదం నుంచి బయటపడ్డారు స్థానికులు వివరాలు ప్రకారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి పోతురాజుపల్లి చెందిన వడ్డే బిక్షపతి కి చెందిన ట్రాక్టర్ 50 గ్రామానికి వెళ్తుండగా ఈ క్రమంలో యావపూర్ శివారులో ప్రమాదవ శాస్తు ట్రాక్టర్ రోడ్డు కిందికి వెళ్లి బోల్తా పడింది ఈ ఘటనలో డ్రైవర్ లేబర్ ప్రమాదం నుంచి బయటపడ్డారు.

# పెద్ద శంకరంపేట లో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏబీపీపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. పేట మండల ఏబీవీపీ కన్వీనర్ దినేష్ పాటిల్ ఏబీవీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు.. ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం.. జాతీయ వాద సిద్ధాంతాల కోసం పనిచేస్తుందన్నారు.. విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణ పెంపొందించడమే దేంగా ఏబీవీపీ పని చేస్తుందన్నారు. 1949 సంవత్సరంలో జూలై 9వ తేదీన ఢిల్లీలో ఏబీవీపీ విద్యార్థి సంస్థను ప్రారంభించడం జరిగింది వివరించారు.. విద్యా సమస్యలపై నే కాకుండా.. దేశంలోని పలు సమస్యలపై.. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం ఏబీవీపీ కృషి చేస్తుందని వివరించారు.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల లెక్చరర్లు అనంత రాజ్ శర్మ.. రాజు మల్లేశం.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సత్య కుమార్.. కాశీరాం.. భాస్కర్.. బీరప్ప.. మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఆర్ఎస్ఎస్ బాధ్యులు రవివర్మ సీతారామారావు దేశ్పాండే సతీష్ గౌడ్.. ఆయా పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి ఆలయ 29వ వార్షికోత్సవం

### – బోనాల జాతర కు పులిమామిడి రాజును ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని చాపలకేరి యందు స్వయంభుగా వెలసిన శ్రీ మహంకాళి మాత 29వ వార్షికోత్సవము, బోనాల జాతర కరపత్రమును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా ఆవిష్కరించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శ్రీ మహంకాళి మాత ఆలయానికి సంబంధించినటువంటి అన్ని కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలని, బోనాలను సూచించిన సమయానికి ఏర్పాటు చేయాలని, బోనాలను మోసేటటువంటి మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అమ్మవారిని సంతోషపరిచేలా కళాకారుల నృత్య ప్రదర్శనలు, జోగిణి బృందం వారిచే బోనాలకార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గు డప్పు కళాకారులను ఏర్పాటు చేయాలని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా శ్రీ మహంకాళి బోనాల జాతర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ వారికి సూచించడం జరిగింది. తేది 13-07-2025 ఆదివారము నాడు అమ్మవారికి తెల్లవారు జామున మేలుకొలుపు, ప్రతేక అభిషేకము, అలంకరణ నిర్వహించబడును. తదుపరి శ్రీ మహంకాళి మందిరం నుండి దుర్గాభవాని మందిరం వరకు బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించబడుతుందని పులిమామిడి రాజు తెలియపరిచారు. బోనాల అనంతరం భక్తులందరికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా తేది15-07-2025 గురువారము నాడు శ్రీ మహంకాళి మాతా 29 వ వార్షికోత్సవము ఘనంగా నిర్వహిస్తారని ఇట్టి సందర్భంగా వారు తెలియపరిచారు. ఇట్టి దైవ కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులు, సేవకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పులిమామిడి రాజు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్ల సుధాకర్, చాపల హనుమంతు, నల్ల శంకర్, జనార్ధన్, వైద్యం మల్లేశం, బంటు మహేష్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## : సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి



మద్దూర్/మేజర్ న్యూస్ : కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అన్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలో సిఐటియు మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్మిక హక్కులను కాపాడే చట్టాలను అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి సాధించుకున్నామన్నారు. ఆ చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్ లను తీసుకువచ్చి
పెట్టుబడి దారుల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే అంతవరకు కార్మికులను ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎండి షఫీ అహ్మద్, నాయకులు జక్కుల ఎల్లయ్య, పిట్టల నరేష్, కొండూరు ఎల్ల స్వామి, నారదాసు కనకయ్య, ఆలేటి రాజయ్య, వేల్పుల విజయ్ కుమార్, గూడ రాజయ్య, విష్ణు, కిషన్, మురళి, శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపే లక్ష్యంగా మొక్కల పెంపకం...

## ప్రతి ఒక్కరు సహకరించాలి : దుబ్బాక పుర కమిషనర్ కె రమేష్ కుమార్..



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలో పచ్చదనం పెంపే లక్ష్యంగా వన మహోత్సవంలో భాగంగా మొక్కల పెంపకాన్ని చేపట్టినట్లు దుబ్బాక పుర కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం దుబ్బాక పట్టణంలోని దుంపలపల్లికి వెళ్లే మార్గంలో ఏదుల్లా చెరువు కట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి పుర సిబ్బందితో ఆయన మొక్కలు నాటి నీళ్లు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో వన మహోత్సవంలో భాగంగా 44,600 మొక్కలను నాటిస్తున్నట్లు తెలిపారు. పురపాలికలోని మల్లయ్యపల్లి చెల్లాపూర్ లచ్చపేట దుంపలపల్లి వెళ్లే మార్గాల్లో మొక్కలను నాటి వాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొక్కల పెంపకంతో పట్టణంలో కాలుష్యం తగ్గి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని మొక్కల సంరక్షణకు స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. రానున్న రోజుల్లో వార్డుల్లోని ప్రతి ఇంటికి మూడు పూల మూడు పండ్ల మొక్కల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర మేనేజర్ శ్రీనివాస్ సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్ వార్డ్ అధికారులు, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి





తూప్రాన్ మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ కవర్స్ ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హెచ్చరించారు, ప్లాస్టిక్ కవర్స్ ,ప్లాస్టిక్ ప్లేట్స్ ,గ్లాస్, తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ స్టీల్ ప్లేట్లనే వాడాలని ఆయన పేర్కొన్నారు, అలాగే ప్లాస్టిక్ కవర్లు వినియోగం వలన తీవ్ర నష్టం వాటిల్లుతుందని తూప్రాన్ పట్టణంలోని చాలా షాపులలో దొంగ చాటున ప్లాస్టిక్ కవర్స్ వాడుతున్నారు, మున్సిపల్ సిబ్బంది చాలాసార్లు దాడులు చేసి ఫైన్ ప్లాస్టిక్ కవర్స్ ల పైన కూడా వేయడం జరుగుతుందని అయినా కూడా కొన్ని కిరణా షాపులలో అధికంగా ప్లాస్టిక్ కవర్స్ వాడుతున్నారని ప్లాస్టిక్ కవర్స్ వాడితే ఆ షాప్ లైసెన్స్ రద్దు చేస్తామని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు, ముఖ్యంగా బేకరీలు, మటన్, చికెన్, టిఫిన్ సెంటర్, హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, పండ్ల వ్యాపారులు వీటిని అధికంగా ఉపయోగిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రగతి ప్రణాళికలో ప్లాస్టిక్ ప్రత్యేక దృష్టి పర్యావరణాన్ని కాపాడతామని ఆయన తెలిపారు.

# పంచాయతీ కార్మికులు ఆశ కార్యకర్తల నిరసన




పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్ : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దశంకరంపేటలో ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితర కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.

# వైభవంగా విఠలేశ్వర స్వామి రథోత్సవం



పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్ : ఆషాడ మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం పెద్దశంకరంపేటలో విఠలేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథాన్ని సర్వాంగ సుందరంగా రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో అందంగా ఆలంకరించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై రుక్మిణీవిఠలేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి పట్టణ పురవీధుల గుండా భకు లు భజనలు చేస్తూ రథాన్ని లాగుతూ రథోత్సవం నిర్వహించారు. మహిళలు స్వామివారికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

# భారత్ మాతాకు జై...గర్జించే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్
## : ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్



దుబ్బాక మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం 77వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా నుండి దుబ్బాక చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏబీవీపీ జెండా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ బి వి పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశం కోసం జాతీయవాద యువకులను తయారుచేయడం జాతీయ పునర్నిర్మాణం ధ్యేయంగా ఏబీవీపీ ఆవిర్భవించి 77 వసంతాలు పూర్తి చేసుకొని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈరోజు వరల్డ్ నెంబర్ వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఎదగడం జరిగింది అన్నారు . దేశంలో అన్ని కళాశాలలో విశ్వవిద్యాలయంలో విస్తరించి పేద గ్రామీణ విద్యార్థుల గొంతుకగా ఏబీవీపీ నిలుస్తుందన్నారు. నేషన్ ఫస్ట్ ఫిలాసఫీలో భాగంగా నరహంతకులు న క్సలైట్ల తో పోరాడి దాదాపుగా 40 మంది కార్యకర్తలను పోగొట్టుకున్న ఏమాత్రం వెనుకడుగు వేయకుండా అమరుల ఆశయ సాధన కోసం నేషన్ ఫస్ట్ ఫిలాసఫిని విద్యార్థి యువకుల్లో నింపుతూ దేశపునిర్మాణంలో భాగస్వామ్యం చేస్తుంది. ఈ దేశంలో జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించినటువంటి ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ.జాయిన్ ఇండియన్ ఆర్మీ ఇఫ్ నాట్ స్టూడెంట్ ఆర్మీ అనే మోటోతో నేటి యువతకు ఆర్మీలో చేరే అవకాశం కోల్పోతే విద్యార్థి సంస్థ ఆర్మీ అయినా ఏబీవీపీలో చేరి దేశ సేవలో నిమగ్నం కావాలని యువతకు పిలుపునిస్తుంది . అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా నా రక్తం నా తెలంగాణ హరిత తెలంగాణ రణభేరి తెలంగాణ సాధన కోసం మహాపాదయాత్ర చేపట్టి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురుకులాలలో పక్కాభవనాలు విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందనారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జేశ్వంత్ సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ వివేక్ రాజశేఖర్ జగదీష్ మనీష్ వంశి చరణ్ తదితరులుపాల్గొన్నారు.

# తూప్రాన్ శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లు కూల్చివేతలు
### - మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక భాగంగా




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులో ప్రమాదకరంగా ఉన్న పెంకటిల్లు 3 మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు కూల్చివేతలు నిర్వహిస్తున్నామని టౌన్ ప్లాన్ దుర్గయ్య తెలిపారు, శిథిలావస్థలో ఉన్న 3 పెంకటిన్లు బుధవారం జెసిబి సాయంతో మున్సిపాలిటీలోని కూల్చి వేసినట్లు టౌన్ ప్లాన్ దుర్గయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మిక సంఘం సమస్యలు పరిష్కరించాలని
## తాహసిల్దార్ వినతి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్ టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వంఇచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 30 వేలకు పెంచాలని.ఈపీఎఫ్ పెన్షన్ 15,వేలకు అమలు చేయాలని బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. విధినిర్వహణలో మృతి చెందిన కుటుంబానికి 30 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు సీ.సీ. కెమరాను బహుమతి గా ఇచ్చిన టీచర్ దంపతులు

దుబ్బాక/ అక్బర్ పేట-భూంపల్లి మేజర్ న్యూస్: భూంపల్లి గ్రామ వాస్తవ్యులు కమ్మరి హరికృష్ణ రాధపద్మజ దంపతులు బుధవారం రోజున తమ స్వంత ఖర్చులతో భూంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు సీ.సీ కెమరాను బహుమానంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్కూల్ పరిసరాలు స్కూల్ ప్రహరీగోడ లోపల అఘంతకుల కోసం నిఘా ఉండడానికి సీ.సీ కెమరా ఎంతో ఉపయోగపడుతుందని ఉపాద్యాయులు తెలియజేశారు. ఇలాంటి ఆలోచన చేసి ఇచ్చినందుకు ప్రాథమిక స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాద్యాయులు గ్రామంలో ఉన్న యువత పాల్గొని అభినందించి శాలువాతో సత్కరించడం జరిగిందని తెలిపారు.



# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ... కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం శీలం ఏకత...పరిషత్ ప్రత్యేక..అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే సమర్పణం... జనంలోని జ్యోతులం....జాతికొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్".అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 77వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ అయోధ్య ఎస్ ఎఫ్ డి కన్వీనర్ దీక్షిత్ కన్వీనర్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ఆదర్శ్ కార్యకర్తలు చందు కుమార్ ఫయాజ్ సాయి కృష్ణ అనిల్ విష్ణు పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పారిశ్రామిక వాడలో సమ్మె జయప్రదం
### - లేబర్ కోడ్లను రద్దు చేయాలి - బొల్లారం కార్మికుల నిరసన

జిన్నారం మేజర్ న్యూస్:దేశ వ్యాప్త సమ్మె లో బాగం గా బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలో సమ్మె జయప్రదం అయింది.సి ఐ టి యు రాష్ట్ర కమిటీ




సభ్యులు కె.రాజయ్య ఆద్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఉదయం ఆరు గంటల నుండి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కె.రాజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆయన మండిపడ్డారు.నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సి ఐ టి యు ఆద్వర్యంలో బైక్ ర్యాలీ దేశ వ్యాప్త సమ్మె లో బాగం గా బొల్లారం లో సి ఐ టి యు ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.బొల్లారం లో కొన్ని పరిశ్రమలు స్వచ్చందంగా బంద్ పాటించాయి.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,జీతయ్య, గట్టయ్య, సుజాత ,పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె లో భాగంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి,ఆధ్వర్యంలో రోడ్డును దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె చేపట్టామన్నారు.ఈ సమ్మెకు దుకాణదారులు సంపూర్ణ బందుకు ప్రకటించడం జరిగిందని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులో చేర్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చేయాలని పెన్షన్ తో సహా సమగ్ర సామాజిక భద్రతలో అందర్నీ భాగ్య స్వాములు చేయాలని పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలన్నారు. ఎన్ పిఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు పక్షానడిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులుబండారి నర్సింలు,సురేందర్,ప్రశాంత్,జాల నర్సింలు,రవి,బిక్షపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తో ప్రభుత్వం ప్రతి రైతుకు 12 అంకెల నెంబర్ కేటాయిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఈ నెంబర్ దోహదపడుతుందన్నారు. మండల వ్యాప్తంగా 6000 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోగా 5214 మంది మిగిలిపోయారని వారు కూడా భూపట్టా పాసుబుక్ ఆధార్ కార్డు జిరాక్స్ లను క్లస్టర్ల వారిగామండల



వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర విద్య, శ్రేయస్సు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## కేజీబీవీ బాలికల పాఠశాల ను( మైనారిటీ) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జహీరాబాద్ మండల , హెూతి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ( మైనారిటీ ), జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు . అనంతరం క్లాస్ రూములను పరిశీలించిన కల్లెక్టర్ , విద్యార్థులతో మాట్లాడారు ,పాఠ్య పుస్తకాలు , ఏకరూప



దుస్తులు అందరికి అందాయా అని అడిగి తెలుసు కున్నారు . విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నూతన శైలి బోధనా పద్ధతులు పాటించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా గణిత శాస్త్రం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టుల్లో పిల్లలకు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా బోధన జరగాలనిఅన్నారు , పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలపై కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి, అక్కడ శు



భ్రత పరిస్థితులు, భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించారు . ప్రత్యేకంగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజన రుచి, నాణ్యత, వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు . కలెక్టర్, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూప్రకారం భోజనం అందించాలిని ఆదేశించారు . ఆపై స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ , నిత్యవసర సామాగ్రి నిల్వలు, నిల్వ విధానాలపై అధికారుల పలు సూచనలు చేశారు .అన్నివస్తువులు సక్రమంగా నిల్వ చేయాలనీ, ఉపయోగించిన పదార్థాలపై స్పష్టమైన రికార్డులు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు . ఈకార్యక్రమంలో ఆర్ డి ఓ రాంరెడ్డి , తహసీల్దార్ దశరథ్ , పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ... పి.ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..... పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ, మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు . బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం,



గోవిందపూర్ గ్రామంలోని రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యానశాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరై మొక్కలను నాటారు .

ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ... ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీతో మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తోందని తెలిపారు .అంతేగాక, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటల సాగుకు గాను ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.4200 ప్రోత్సాహకంగా అందిస్తోందని తెలిపారు.రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు, మొక్కలు పెరిగే కాలంలో ఖర్చులను తక్కువ చేస్తుందని అన్నారు.ఈ సంవత్సరం సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణకు 3750 ఎకరాల లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, ఇప్పటికే జూన్ నెలలో 200





ఎకరాల్లో మొక్కల నాటుదల పూర్తి అయిందని జిల్లా అధికారులు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు తగిన వాతావరణం, రైతులు పంట మార్పిడికి స్పందించి ఆయిల్ పామ్ పంటను స్వీకరిస్తే, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పి. సోమేశ్వరరావు, ఆర్డీవో రామిరెడ్డి, ఉద్యాన అధికారి పండరి, తహసీల్దార్ దశరథ్ , గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు కొండలరావు, వెంకటేశ్వర్లు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ పేట ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన టి.వివేక్

మేజర్ న్యూస్, నంగునూరు:- రాజగోపాల్ పేట ఎస్సై గా టి.వివేక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన కరీంనగర్ కమిషనరేట్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు వచ్చారు.కాగా ఇక్కడ పనిచేసిన ఎం.డి.అసీఫ్ సిద్దిపేట టూ టౌన్ బదిలీపై వెళ్ళారు. రాజగోపాల్ పేట స్టేషన్ పోలీస్



సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి వివేక్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడుతానని దీనికి ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరు సహకరించాలని కోరారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ రాధిక మండల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంఈఓ వరదరాజులు, ఏవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణా శిబిరంను ప్రారంభించిన

**జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి భాస్కర్**

**- ప్రభుత్వ పాఠశాలలు బలోతం కావాలి - ఆర్థికంగా ఎదగాలి**

**- ఎర్త్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం - శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి - పిల్లలకు కళ్ళజోడు పంపిణీ**







సిద్ధిపేట అర్బన్, మేజర్ న్యూస్ : ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా శిబిరంతో పాటు కంటి పరీక్ష శిబిరాన్ని మండల పరిధిలోని వెల్కటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కుటుంబాలు ఆర్థికముగా అభివృద్ధి చెందడముతో పాటు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతమునకు దోహద పడుతుందని , ఎర్త్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. అనంతరం ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ కలవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ఆర్థికముగా అభివృద్ధి చెంది పిల్లలను ఉన్నత చదువులు చదివించి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని పేర్కొనడం జరిగింది. గ్రామ మహిళలల కొరకు శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని గ్రామ కార్యదర్శి పేర్కొన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు కళ్ళ పరీక్షలు నిర్వహించి వారికీ అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ వారి సహకారముతో అవసరమైన పిల్లలకు కళ్ళజోడులను పంపిణి చేయడము జరిగింది. ఈ కార్యక్రములో మండల విద్యాధికారి రాజ్ ప్రభాకర్ రెడ్డి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంద్రాతి రమేష్,గ్రామ వి ఓ అధ్యక్షురాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , గ్రామ స్పెషల్ ఆఫీసర్ , అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ ప్రతినిధులు మనోజ్ కుమార్, ఫౌండేషన్ ప్రతినిధులు వెన్నెల, ముద్ర రాజు, ఆంజనేయులు, నరేష్, శ్రీధర్ మరియు సంగీత తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి వివేక్'ను కలిసిన కార్మిక నాయకులు రాములు నాయక్,వి.వరప్రసాద్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలోని హార్టెక్స్ రబ్బర్ పరిశ్రమ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో టి ఆర్ టి యు సి ప్రెసిడెంట్గ రాములు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వరప్రసాద్ రెడ్డి'లు ఇటీవల విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని సచివాలయంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్'ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఎదుర్కొనే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. యాజమాన్యాలు కార్మికుల శ్రేయస్సు ప్రాధాన్యత నివ్వాలన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విజయం సాధించడంపై మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ జనరల్ సెక్రెటరీ లఖన్ సింగ్, కార్మిక నాయకులు ఉద్యానంద్, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్, తివారి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### భారతి నగర్ డివిజన్ పరిధిలో కోటి 26 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





రామచంద్రాపురం మేజర్ న్యూస్: నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జీ, మ్యాక్ సొసైటీ కాలనీ, ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియాలలో ఒక కోటి 26 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, వాటర్ డ్రైనేజీ పనులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని వార్డుల పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల



సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, పృథ్వీరాజ్, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ భూముల అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధం?

### ✦ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ లక్ష్యం



కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలో అసైన్మెంట్ భూముల పరిణామం మరల చర్చనీయాంశంగా మారింది. తొగర్ పల్లి రెవెన్యూ శివారులోని సర్వే నెం. 418లో ఉన్న సుమారు 44 ఎకరాల భూమిని 2014కు ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించింది. పట్టాలు కూడా పంపిణీ చేసిన ప్రభుత్వం, భవిష్యత్ లో పేదల నివాసాల కలలను ముందుకు తీసుకురావాలని ఉద్దేశించింది. కానీ 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పట్టాలను రద్దు చేసి, ఎఫ్సీఐ గోదాముల నిర్మాణానికి భూకట్టింపులు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. కానీ అవి నిలిచిపోయాయి.

తాజాగా, 2024లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఈ భూముల వినియోగంపై దృష్టి సారించింది. పరిశ్రమల ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడే విధంగా టీజీఐఐసీ ద్వారా ఇండస్ట్రియల్ పార్కుల ప్రతిపాదనలు తీసుకువచ్చింది. ముని దేవునిపల్లి (సర్వే నెం. 92 - 293 ఎకరాలు), మామదాపూర్ (సర్వే నెం. 22 - 311 ఎకరాలు), పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు విశ్వాసనీయ. సమాచారం . అలియాబాద్ (సర్వే నెం. 29 - 31 ఎకరాలు)లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టింది నిర్మాణాలు వివిధ దశలలో నిలిచిపోయాయి ఇప్పుడు అవి నిరుపయోగంగానే ఉన్నాయి వాటిని పోటీ చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

అయితే ఈ చర్యలపై పర్యావరణపరంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి పేరుతో చెట్లు నరికి వేయడం, ప్రకృతిని ధ్వంసం చేయడం, అనుమతులున్నాయా అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాశంగా. మారింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఘటనను గుర్తు చేస్తూ - అక్కడ కూడా ప్రభుత్వ అభివృద్ధి ప్రాజెక్టులకు భూమి కేటాయించి చెట్లను తొలగించగా, సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసిన విషయం ప్రజల మదిలో ఉంది. ప్రస్తుతంగా, ప్రభుత్వం పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన చేస్తుందన్న ఆశలు ఉన్నప్పటికీ - పర్యావరణ రక్షణ, భూ కేటాయింపుల



పారదర్శకతపై స్పష్టత అవసరం ఉంది. గతంలో "ఇందిరమ్మ ఇళ్లు" పేరుతో పేదలకు ఇచ్చిన భూములు నేడు పరిశ్రమల పేరిట ప్రైవేట్ వాడకానికి మారుతున్నాయన్న విమర్శలూ ఉన్నాయి. అభివృద్ధి పేరుతో చేపట్టే ఏ ప్రాజెక్టు స్థానికులకు ఉపాధిని కల్పిస్తూ, పర్యావరణాన్ని కాపాడే విధంగా ఉండాలని ప్రజల ఆకాంక్ష. అప్పుడే అభివృద్ధి నిజమైన ప్రజాభివృద్ధిగా నిలుస్తుంది.

1 ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం సేకరించిన స్థలం

2 డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం ఏర్పాటుచేసి న వివిధ దశలలో నిలిచిపోయిన భవనాలు

# ఎల్ఐసి కార్యాలయం ముందు ధర్నా

### - లేబర్ చట్టాల రద్దు కోరిన ఉద్యోగులు




సంగారెడ్డి మేజర్ న్యూస్: సార్వత్రిక సమ్మెల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట బుధవారం ఉద్యోగులు, ఏజెంట్లు సంయుక్తంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నూతన లేబర్ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ప్రతి ఉద్యోగికి కనీసంగా నెలకు ₹26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రాములు, జగదయ్య, రాజారామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్న కార్మికులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలి

### -సి పి అనురాధ ను కలిసిన సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్




సిద్ధిపేటరూరల్, మేజర్ న్యూస్: నూతనంగా ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టిన అధికారులు శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీటవేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిపి డాక్టర్ బి అనురాధ అన్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. రాజేష్ బుధవారం సిపి అనురాధ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సి పి అనురాధ వారిని అభినందించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ స్టేషన్ వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.

# దేశవ్యాప్త సమ్మె సందర్భంగా దుబ్బాకలో బారి ర్యాలీ మహా ధర్నా..

## - 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి - 29 రకాల కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి..



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోనీ వివిధ మండలాల కార్మికులతో గాంధీ విగ్రహం నుండి మార్కెట్ వరకు బారి ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మ అధ్యక్షతన బారి బహిరంగ సభ నిర్వహించారు.ఈ సమ్మె సభకు ముఖ్యఅతిథిగా సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదనీ విమర్శించారు.ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విర్దుమైనవనీ అన్నారు.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ,కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతు సమ్మె హక్కుకు సైతం కోల్పోతారని మండిపడ్డారు.ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారనీ కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు స్కీమ్ వర్కర్లతో సహా కార్మికులందరికీ జాతీయ స్థాయిలో కనీస వేతనం నెలకు రూ.26000/-గా నిర్ణయించాలనీ డిమాండ్ చేశారు.ఔట్సోర్స్ ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటిస్లు ట్రైనీలు వంటి రూపాలలో వివిధ పథకాల క్రింద పనిచేస్తున్న కార్మికులు ఎవరినీ క్యాజువలైన్ చేయరాదనీ కాంట్రాక్ట్ కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలనీ నెలకు కనీస పెన్షన్ రూ.9000/- ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అనేక పరిశ్రమలలో రంగాల్లో పనిచేసే కార్మికులకు ఉద్యోగులకు పిఎఫ్,గ్రాడ్యుటి, ఈఎస్ఐ చట్టాలలో అనేక మార్పులు చేస్తూ కార్మికులను, ఉద్యోగులను ఈ కేంద్ర బి జె పి ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు.బీడీ రంగాల్లో పనిచేసే అందుకే కార్మికులకు రిటైర్మెంట్ పెన్షన్ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణరంగా కార్మికులకు 1966 సెస్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అసంఘటిత కార్మికులు వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు.

పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించి,ఎన్పిఎస్ యుపిఎస్ ను రద్దు చేయాలనీ,బోనస్,ప్రావిడెంట్ ఫండ్ యొక్క చెల్లింపు అర్హతపై అన్ని సీలింగ్ లను తొలగించి గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని,విద్యుత్ (సవరణ) బిల్లు 2022ను ఉపసంహరించుకోవానీ,విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. లక్ష్మి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ,కవివిధ రంగాల కార్మికులు నాగరాణి దీన భూలక్ష్మి శ్యామల వసంత రమా కవిత విజయ భాగ్యలక్ష్మి, కవిత మంజుల ,ప్రశాంత్ శ్రీనివాస్ బత్తుల రాజు సాజిద్ ఎల్లం అంజయ్య మాణిక్యం నరసింహులు జమున మహేష్ బాలమణి షాహిన్ లక్ష్మి,బాలరాజు అంగన్వాడి, ఆశ, మధ్యన భోజనం గ్రామపంచాయతీ కార్మికులు హమాలీ భవన నిర్మాణం బీడీ, ఐకెపి వి ఓ ఏ మెప్మా ఆర్పీలు వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయికోడ్ మండల కేద్రంలోని హల్గేరా,శంశద్దీన్పూర్, కుస్నూరు,గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలలో బుధవారం మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు.మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించడంపై మహిళలు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ రుణాల ద్వారా మహిళలు వ్యాపారం చేయడానికి ఎంతో దోహద పడుతుందని,ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా ఉండొచ్చుగా భావించారు.ఆర్థికంగా మహిళలకు అన్ని విధాలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇలాంటి పథలకల ద్వారా సమాజంలో అన్ని రంగాలలో మహిళలు ముందుకు సాగడంలో సందేహం లేదంటూ మహిళలు చెప్పుకొచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో ఏపిఎం నర్సింలు, సిసి నర్సింలు,మూడు గ్రామాల మహిళా సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు





మద్దూరు/మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ఉప్పరోని గడ్డలో గాగిల్లాపూర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంటి నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇల్లు అనే పథకం ద్వారా పేదలకు ఇల్లు కట్టిస్తుందని ఆయన కొనియాడారు. మొదటి విడతలో కొంతమంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేశామని త్వరలో మిగతా లబ్ధిదారుల కూడా ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో ప్రతి సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మండల అధ్యక్షులు మేక మల్లేశం, మండల ఉపాధ్యక్షులు మనోహర్, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకోజు శ్రీశైలం రంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర బచ్చుల గణేష్, గాగిల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి బాలయ్య, ఉపాధ్యక్షులు పండుగ వేణుగోపాల్, యూత్ నాయకులు వీరేందర్, రాగి శ్రీను, చాట్ల ప్రవీణ్ కుమార్, మహిళలు ఏలూరి ప్రసన్న, బండి అనూష, పంచాయతీ కార్యదర్శులు కిరణ్ కుమార్, రజియా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట

## - గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లోద్దు : సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని, విద్యార్థులు గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లోద్దని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. బుధవారం రూరల్ మండల పరిధిలోని చింతమడక జడ్పీహెచ్ఎస్ లో స్టూడెంట్స్ కు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ తదితర అంశాల పై షీటీమ్ బృందం తో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంఈఓ రాజిరెడ్డి, షీటీమ్ బృందం కిషన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలె రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన తూప్రాన్ ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి



తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లి ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి స్థానిక రావెల్లి గ్రామం , తూప్రాన్ మండలంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలె రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థుల పరిస్థితులను పరిశీలించారు. హాస్టల్ వసతి, ఆహార ప్రమాణాలు, పరిశుభ్రత తదితర అంశాలపై ఉపాధ్యాయులు మరియు హాస్టల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా సమావేశం నిర్వహించి, వారికి ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత అభివృద్ధి మరియు భవిష్యత్తు కార్యచరణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు గురి కాకుండా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు తమ సమస్యలు స్వయంగా ఆర్.డి.ఓ తెలియజేశారు, అధికారుల సహకారంతో తగిన చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారు.

అలాగే విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే దిశగా పట్టుదలతో ముందుకెళ్లాలని ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి విద్యార్థులకు తెలిపారు, గురుకుల పాఠశాలలో వెల్దుర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇక్కడికి రావడం జరిగింది అని విద్యార్థులకు సరిపడే టేబుల్స్ లేక కింద కూర్చుని తినడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు, వీరితోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు, అధికారులు తనిఖీకి వచ్చినప్పుడే వంట మనుషులతోని భోజనాలు పెడతారు, ప్రతిరోజు నలుగురు విద్యార్థులు భోజనాలు పెడుతుంటారు తూప్రాన్ మండలంలోని కొన్ని గురుకుల పాఠశాలలో మెనూ పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# తార కళాశాల మైదానంలో ఉచిత వైద్య శిబిరం



సంగారెడ్డిమేజర్ న్యూస్ : సంగారెడ్డి టౌన్లోని తార డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. మణి న్యూరో డయాబెటిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వందమందికి పైగా మార్నింగ్ వాకింగ్ కి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము మాట్లాడుతూ, “మార్నింగ్ వాక్ కి వచ్చే పెద్దల ఆరోగ్యాన్ని కాపాడాలన్నదే మా లక్ష్యం. అందుకే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం,” అని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. గురువారం కలెక్టరేట్ పక్కన ఉన్న పార్కు మైదానంలో, శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో ఉచిత టెస్టులు నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని పర్యవేక్షించుకోవాలని రాము విజ్ఞప్తి చేశారు.

# పరిశుభ్రత, పచ్చదనంతో చిన్నగుండవెల్లి

## -చిన్న గుండవెల్లి గ్రామాన్ని సందర్శించిన మధ్యప్రదేశ్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు

సిద్దిపటరూరల్,మేజర్ న్యూస్: పరిశుభ్రత పచ్చదనంతో చిన్న గుండవెల్లి గ్రామం బాగుంది అని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు బాగున్నాయని మధ్యప్రదేశ్ కి చెందిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం హైదరాబాద్ నుండి చిన్న గుండవెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాటి అభివృద్ధి పనులను మధ్యప్రదేశ్ చెందిన 27 మంది శిక్షణ కలెక్టర్స్ పరిశీలించారు. నర్సరీ, డంపింగ్ షెడ్, వైకుంఠధామం, పల్లె ప్రకృతి



వనం, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామంలో చేపట్టిన సిమెంట్ రోడ్లు సైడ్ కాలువలు తదితర పనులు పరిశీలించడం జరిగింది.మొక్కల పెంపకం పట్ల వారు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం



వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నాయని గ్రామం పచ్చదనం పరిశుభ్రత ఉందని తమ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మురళి ధర శర్మ, నారాయణరావుపేట ఎంపీ ఓ శ్రీనివాసరావు, కొండపాక ఎంపీ ఓ మల్లికార్జున్ రెడ్డి, చిన్నకోడూరు ఎంపీ ఓ సోమిరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి సౌమ్య, పంచాయతీ కార్యదర్శులు రమాదేవి, జీవన్ రెడ్డి, రమేష్, గౌస్, మల్లీశ్వరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామైక్య సంఘం మహిళలు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏం పద్మ

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల :శతాబ్ద కాలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని అంగన్వాడి టీచర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి ఎం పద్మ డిమాండ్ చేశారు, ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చేర్యాల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీయడం జరిగిందన్నారు. ఆ ర్యాలీ నీ ఉద్దేశించి పద్మ మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ,రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించి వాటిని అంగన్వాడీ కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు, అంగన్వాడీ ప్రైవేటీకరణ చేయవద్దని ఆమె డిమాండ్ చేశారు లేనిచో




జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ ను ఏకం చేసి హక్కులు సాధించుకునే వరకు పోరాటాలు ఉద్యమాలు చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రాజెక్టు కార్యదర్శి ఎ విరమనీ ,సరోజినీ, స్వరూప, జ్యోతి, ప్రేమలత, మల్లీశ్వరి, కనక లక్ష్మి, లలిత, బాలమణి, జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి**
**- విద్యా, వైద్యం ఉపాధి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలి**

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చేర్యాల మండల కేంద్రంలో బుధవారం గాంధీ సెంటర్ నుండి వీరభద్ర కళామందిర్ వరకు సిఐటియు, ఏఐటీయూసీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అశోక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, సిపిఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో వామపక్ష ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలను మేధావులను, ప్రగతిశీల వాదులను కలుపుకొని మోడీ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, మోడీ విధానాలను వెనకకు నెట్టేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కేంద్రం అవలంబిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి, విద్యా, వైద్య ఉపాధి ప్రభుత్వ ఆధీనంలో తీసుకురావాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి విరమించుకోవాలని



లేదంటే బిజెపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పోతిరెడ్డి రాజు,జంగిలి యాదగిరి, రేపాక కుమార్, నంగి కనకయ్య, దొండకాయల సంపత్, జక్కు కనుకయ్య, నరేష్, చిగుళ్ల నర్సయ్య, పోషమైన రాజయ్య, గూడెపు సుదర్శన్, ఎండి కరీం, మోకు ఇంద్రం, నాగపురి కనకయ్య, పోలోజు శ్రీహరి, వలబోజు నర్సింహ చారి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ముస్తాల ప్రభాకర్, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తుప్పర్తి రాజు,ఎండీ ఎజాస్ ,గుండ్ర రవీందర్, డి. రమేష్, గంధాల బాలు, కాసెట్టి ఆంజనేయులు, బండారి సిద్దయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, గర్నపల్లి చంద్రం, కొంగరి కృష్ణమూర్తి, దండబోయిన వెంకటేష్,గజ్జల సురేందర్, గూడెపు సంతోష, రాళ్లబండి చందు,బింగి పోషయ్య, గోగురు చంద్రకళ, చేర్యాల స్వామిదాసు, నూర్ బి, దొనికల కనకవ్వ, పోషబోయిన పరమశేఖర్, కర్రోళ్ల కనకవ్వ, కార్మికులు పాల్గొన్నారు.

# నాచగిరి ఆలయ ఆవరణంలో వన మహోత్సవం

## : ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్తా



తూప్రాన్ మేజర్ న్యూస్: నాజగిరి ఆలయ ఆవరణంలో మొక్కలు నాటిన ఆలయ కమిటీ చైర్మన్ రవీంద్ర గుప్తా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ, తెలంగాణ వారి ఆదేశములతో నేడు వన మహోత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, నాచారం గుట్ట , మొక్కలు నాటే కార్యక్రమాన్ని చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త కార్యనిర్వహణాధికారి విజయ రామారావు , మొక్కలు నాటి ప్రారంభించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు శేఖర్ గుప్తా, ఉష్మశ్రీ రాజశేఖర్ శర్మ, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి , సుధాకర్ సిబ్బంది మరియు అర్చకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ప్రతివీధి, ప్రతి వార్డులో

## సీసీ కెమెరాల ఏర్పాటు ప్రారంభం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణానికి మరో మైలురాయిగా నిలిచే అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన జరిగింది. రూ.8 కోట్ల వ్యయంతో పట్టణంలోని ప్రతి వీధి, ప్రతి వార్డులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, "ప్రజల భద్రతే మా ప్రథమ లక్ష్యం. టెక్నాలజీ సహాయంతో నేరాలను తగ్గించేందుకు ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి," అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్తయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ రమేష్, ట్రాఫిక్ సీఐ రామకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పట్టణంలో నిఘా వ్యవస్థ మరింత బలపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# అర్జున్ పట్లలో ట్రాక్టర్,బ్యాటరీ పరికరాల చోరీ



మద్దూర్/మేజర్ న్యూస్ : ట్రాక్టర్ బ్యాటరీ ట్రాక్టర్ పరికరాలు చోరీకి గురైన సంఘటన మద్దూరు మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు అహ్మద్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం తాను వ్యవసాయ పనులలో భాగంగా మంగళవారం వరి నాటుకు పొలం దున్ని తన వ్యవసాయ బావి వద్ద రాత్రి సమయంలో ట్రాక్టర్ ను నిలిపి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. తిరిగి బుధవారం ఉదయం బావి వద్దకు వెళ్లి చూసేసరికి ట్రాక్టర్ బ్యాటరీ, సెల్ఫ్ మోటార్, బంపర్, తదితర పరికరాలు చోరీకి గురై కనిపించినట్లు తెలిపారు. చోరీకి గురైన పరికరాల విలువ సుమారు 40,000 రూపాయల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు. చోరీకి గురైన తమ పరికరాలను నిందితులను అధికారులు గుర్తించి తమకు న్యాయం చేయాలని బాధితుడు అధికారులను కోరారు.

# ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ చేయూత

◆ 1,20,000 విలువైన సైన్స్, మ్యాథ్స్ పరికరాలను పంపిణీ
◆ పాఠశాల అభివృద్ధికి లయన్స్ క్లబ్ ముందుంటుంది



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ కాలనీ పాఠశాలకు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 1,20,000 విలువైన సైన్స్ మరియు మ్యాథ్స్ పరికరాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్వ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంధాని శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇట్టి అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని భవిష్యత్తులో విద్యార్థులంతా కూడా సహాయం తీసుకునే స్థాయి నుంచి సహాయం చేసే స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ పూర్వ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... తన కూతురు ఉషా( సాఫ్ట్ వేర్ అమెరికా) సహకారంతో ప్రతి సంవత్సరం కోటి 20 లక్షల ఆర్థిక సహాయాన్ని బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు సమాజ అభివృద్ధికై సేవలందిస్తున్నామని తెలిపారు. మరియు లయన్స్ క్లబ్ జీ ఏం టీ కోఆర్డినేటర్ లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ... జన్య ఫౌండేషన్ ద్వారా లయన్స్ క్లబ్ వారు దాదాపు లక్ష ఇరవై వేల రూపాయల సైన్స్ మరియు మ్యాచ్ పరికాలను అందిస్తున్నామని మరి ఈ పరికరాలను సద్వినియోగపరుచుకుంటారని ఆశిస్తున్నామని ముమ్ముందు పాఠశాల అభివృద్ధికి కావలసిన అన్ని రకాల అవసరాలను తీర్చడానికి లయన్స్ క్లబ్ ముందుంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్ మాట్లాడుతూ.. భవిష్యత్ అంతా సైన్సు పైన ఆధారపడి ఉందని కాబట్టి సైన్స్ ను ఆధారం చేసుకుని తమ భవిష్యత్తుతోపాటు దేశ భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ మల్లేశం గౌడ్, రాంఫణిధర్ రావు ,కిష్టయ్య, కుమారస్వామి, శ్రీనివాస్ గౌడ్, విజయభాస్కర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల నూతన ఎస్సై వేముల నవీన్ ను సన్మానించిన బీజేపీ నాయకులు




చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండల కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ గారి ఆధ్వర్యంలో చేర్యాల పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల నవీన్ గారికి స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ సీనియర్ నాయకులు పోతుగంటి రామదాస్ ముచ్చంతుల సిద్ధారెడ్డి కాశెట్టి పాండు, మన్నె సత్య వర్ధన్, ఉప్పల నాగరాజు, అయితరాజు ఉదయ ప్రకాష్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు మడికొండ శ్రీనివాసరావు, మూసిని బాబు, మాచర్ల ప్రవీణ్ గౌడ్, పోలోజు రవి చారి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి యాసరేని లక్ష్మీపతి బీజేవైఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి పొన్నబోయిన అనిల్ కుమార్, నాయకులు సయ్యద్ షాదుల్లా, బింగి శ్రీనివాస్, కొట్టే చంద్రమౌళి, ఫంగసిద్ధులు గంధాల సత్యనారాయణ, నిమ్మ మహేందర్ రెడ్డి, నిమ్మ లక్ష్మారెడ్డి ,బయ్యారపు యాదగిరి చల్ల బాల్ రెడ్డి, వినయ్, గుంటి రాములు, మారబోయిన మహేష్, కేతోజు సాయికుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండల ఎంఆర్ఓ, ఎన్ శ్రీనివాసరావు బదిలీ ,నూతనయంఆర్ఒ గా చంద్రశేఖర్ కుబాధ్యతలు అప్పగింత



వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల ఎమ్మార్వో గా సుమారు రెండు సంవత్సరాలు పనిచేసిన తాహసిల్దార్ ఎన్ శ్రీనివాసరావు ను,జిహెచ్ఎంసి ఎలక్షన్ బ్రాంచ్ కు బదిలిచేసినారు. బాధ్యత గల ఆఫీసర్ గా, రైతులతో మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. నూతన తహసిల్దార్ గా ఇప్పటివరకు డిప్యూటీ ఎమ్మార్వో గా పని చేసిన చంద్రశేఖర్ కు తహశిల్దారుగా బాధ్యతలు అప్పగించినారు. 9. 7. 25 నాడు తహశిల్ ఆఫీస్ సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి, శ్రీనివాస రావు ను శాలువాతో సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్, ఆర్ ఐ రవి, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఇటుక రాజు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏడుపాయల వన దుర్గ భవాని దర్శించుకున్న ఇటుక రాజు బాబు జగ్జీవన్ రావ్ డా" బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ 2025 సంవత్సరానికి గాను చైర్మన్ గా ఎన్నికైన తర్వాత తొలిసారి శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని మాతాని దర్శించుకున్న ఇటుక రాజు మాదిగ వారికి ఘన స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు మెదక్ జిల్లా అధ్యక్షులు బంగారిగళ్ళ దుర్గయ్య జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ మాదిగ మరియు బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యోహాన్ జయరాజ్ డి. దుర్గయ్య మండల అధ్యక్షుడు మ్యాథరి ఏసు గంగారాములు నాయకులు కన్నారం భూమేష్ మాదిగ రాములు మ్యాతరి సుధాకర్ బుట్ట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా

### ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



పాపన్నపేట మేజర్ న్యూస్: విద్య అండ విద్యార్థికి అండదండ దేశ పున్న నిర్మాణమే తమ ఎజెండా అని ఏబీవీపీ మండల నాయకులు వికాస్, నితిన్, ప్రవీణ్ ,విగ్నేష్ అన్నారు.. బుధవారం నాడు ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరంగా పోరాడే ఏకైక ఆర్గనైజేషన్ ఏబీవీపీ అన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు. అధ్యాపకులు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ ,.శ్రీనివాస్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలి

- కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి
- సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి,
- సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి



గజ్వేల్, మేజర్ న్యూస్ : నాలుగు లేబర్ కోడ్లు బిల్లులు వెంటనే రద్దు చేయాలని కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని,10 గంటల పని విధానం జీవోలు రద్దుచేసి ఎనిమిది గంటల పని అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ నిర్మల మేడంకు వినతి పత్రం సమర్పించి అనంతరం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ... కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని 10 గంటల పని విధానం జీవోలు రద్దుచేసి 8 గంటల పని విధానం అమలపరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తున్నందున దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు నష్టపరిచే లేబర్ కోర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, హమాలి, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు, విద్యుత్ మీటర్లు రీడర్లు, కాంటాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరారు. హమాలి కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలి అన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కంపెనీలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు యాదగిరి, లోకుల నర్సింలు, కనకమ్మ, మధ్యాహ్న భోజనం కార్మికురాలు కనకమ్మ, లక్ష్మి, బిక్షపతి, కిష్టమ్మ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.